చెట్టు లెక్కగలవా ఓ నరహరి పుట్ట లెక్కగలవా ||2||

చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మల చిగురు కోయగలవా ఓ నరహరి చిగురు కోయగలవా

చెట్టు లెక్కగలనే ఓ చెంచిత పుట్ట లెక్కగలనే ||2||

చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మల చిగురు కోయగలనే ఓ చెంచిత చిగురు కోయగలనే

ఉరకలేయగలవా ఓ నరహరి పరుగులెత్తగలవా ||2||

ఊడ బట్టుకొని జారుడు బండకు వూగి చేరగలవా ఓ నరహరి ఊగి చేరగలవా

ఉరకలేయగలనే ఓ చెంచిత పరుగులెత్తగలనే ||2||

ఊడ బట్టుకొని జారుడు బండకు వూగి చేరగలనే ఓ చెంచిత ఊగి చేరగలనే

ఒహూ గురిని చూసుకొని కనులు మూసుకొని బాణమేయగలవా ఓ నరహరి బాణమేయగలవా

గురిని చూసుకొని వెను తిరిగి నాసెముగ బాణమేయగలనే

ఓ చెంచిత బాణమేయగలనే ఓ చెంచిత నిన్ను మించగలనే

చెట్టు లెక్కగలనే ఓ చెంచిత పుట్ట లెక్కగలనే

చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మల చిగురు కోయగలనే ఓ చెంచిత చిగురు కోయగలనే

ఒహోయ్ తగవులేల యెగతాళికాదు నను తాళి కట్టనీవా ఓ చెంచిత తాళి కట్టనీవా

మనసు తెలుసుకొని మరులు చూపితే మనువు నాడనిస్తా ఓ నరహరి మనువు నాడనిస్తా

ఓ నరహరి మాల తెచ్చి వేస్తా

చెట్టు లెక్కగలవా ఓ నరహరి పుట్ట లెక్కగలవా చెట్టు లెక్కగలవా ఓ నరహరి పుట్ట లెక్కగలవా

చెట్టులెక్కి ఆ చిటారు కొమ్మల చిగురు కోయగలవా ఓ నరహరి చిగురు కొయగలవా

www.telugulyrics.org